# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం
17 ఆగస్టు 2024

తెలంగాణ ప్రాంతీయం




## కెటిఆర్ దిష్టి బొమ్మ దహనం

**- పేద మధ్య తరగతి మహిళాభివృద్ధిని ఓర్వలేని కేటిఆర్**

**- మహిళాలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి**

**- చేవెళ్ల కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్చార్జి భీం భరత్ డిమాండ్**

**చేవెళ్ల ఆగస్టు 16( నినాదం న్యూస్):** తెలంగాణ మహిళా సమాజానికి కేటీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జ్ ఫామేన భీమ్ భరత్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గారెంటీ పథకాలలో ప్రధానమైన హామీ మహిళలకు ఉచిత ప్రయాణంను ఎంతో ప్రతిష్టాత్మకంగా మహిళల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పిస్తే, మాజీ ఐటి శాఖ మంత్రి తారక రామారావు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా, రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల కేంద్రంలో చేవెళ్ల ఇంచార్జ్ పామేనా భీమ్ భరత ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి కేటీఆర్ దిష్టిబొమ్మ ఉదాహరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ద్వారా ప్రయాణించే మహిళలు, అల్లికలకు, రికార్డింగ్ డ్యాన్సలు చేసుకోండి అని కేటీఆర్ చేసిన దిగజారుడు వ్యాఖ్యలు తెలంగాణ, మహిళ ల పట్ల, ముఖ్య పెద మధ్య తరగతి మహిళల పట్ల కేటీఆర్ కి ఉన్న చిన్న చూపుని, బూజుపట్టిన దొరల పెత్తందారీ తనాన్నీ తెలియ చేస్తుందని అన్నారు. నేటి నాగరిక ప్రపంచంలో లో ముఖ్యం గా మహిళ ల ఆత్మ గౌరవం పట్ల చిత్తశుద్ధితో పనిచేసే కాంగ్రెస్ ప్రభుత్వం క్షమించదు అని మండిపడ్డారు. మహిళలు ఉచిత బస్ వినియోగించుకొని, రోజు వారీ, కూలి పనులకు, చిన్న, చిన్న వ్యాపారాలను పల్లెల నుంచి వచ్చి పట్టణాలలో చేసుకొని ఆర్థిక స్వావ లంబన ను పొందుతున్నారని, ఈ మాత్రం ఇంగి త జ్ఞానం లేని కేటీఆర్, తన అహంకార పూరిత, గడీల పాలన అనుభవంతో, అటువంటి పెద, దిగువ మధ్య తరగతి మహిళ ల ఆత్మ గౌరవాన్ని కించ పరిచే విధంగా చేసిన వ్యాఖ్యలను, నేడు తెలంగాణా, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో పాటు, యావత్ నాగరిక సమాజం ఖండిస్తుందని హెచ్చరించారు.

ఇప్పటికైనా టీఆర్ఎస్ అగ్ర నాయకత్వం సిగ్గుపడి, కేటీఆర్తో తెలంగాణ మహిళా లోకానికి బేషరతు క్షమాపణ చెప్పాలని అన్నారు. పదేళ్ల దొరల పాలనను అంతం చేసి, ప్రజా పాలన తెచ్చుకున్నారన్న అక్కసు తోనే, పేదలు, ముఖ్యంగా మహిళలను అవకాశం వచ్చినప్పుడల్లా, బి ఆర్ ఎస్ పార్టీ దిగజారుడు వ్యాఖ్యలను చేసి తమ మానసిక మంద బుద్ధిని చాటుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు కార్యకర్త లు, చైర్మన్లు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, మహిళా నాయకురాలు , సీనియర్ నాయకులు కార్యకర్తలు ముఖ్యంగా చేవెళ్ల నియోజక మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## నిందితులను కఠినంగా శిక్షించాలి

-మిగతా 2లో

**చేవెళ్ల పట్నం మహేందర్ రెడ్డి, జూనియర్ డాక్టర్లు కొవ్వొత్తులతో ర్యాలీ**

## వాజపేయి సేవలు మరువలేనివి

**అత్తేల్లి అనంతరెడ్డి**

**- వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన బిజెపి నాయకులు**

**చేవెళ్ల ఆగస్టు 16 (నినాదం న్యూస్):** మాజీ ప్రధానమంత్రి భారతరత్న అటల్ బిహారీ వాజ్ పెయి దేశానికి చేసిన సేవలు మరువలేవని చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి అత్తేల్లి అనంతరెడ్డి అన్నారు. శుక్రవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి అత్తిలి అనంతరెడ్డి మాట్లాడుతూ దేశాన్ని ప్రగతి పరుగులు పెట్టించి, ప్రజల గుండెల్లో గొప్ప నాయకుడిగా కీర్తి గడించిన దార్శనికుడు, భారత రాజకీయాల మహాశత్రువు, అద్భుతమైన కవి, ప్రజా నాయకుడు, ఆదర్శవంతమైన సుపరిపాలన అందించిన గొప్ప ఆదర్శమూర్తి ప్రాయుడని అన్నారు నమూనా,' నేషన్ ఫస్ట్' స్ఫూర్తితో నిండిన ఆయన జీవితమంతా ప్రజా ప్రతినిధులందరికీ మార్గదర్శకం. గౌరవనీయులైన అటల్ జీ జ్ఞాపకాలు మనందరి హృదయాల్లో ఎప్పటికీ సజీవంగా ఉంటాయి. అటల్ ఒక వ్యక్తి కాదు...అది ఒక ఆలోచన,అటల్ ఒక జీవితం కాదు...అదొక సంస్కృతి అని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశల కోసం పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు ఆంజనేయులు గౌడ్, కుంచం శ్రీనివాస్, అడ్డేట్ల శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, అల్లవాడ శ్రీనివాస్ రెడ్డి అభిషేక్ రెడ్డి చేగూరి ప్రవీణ్ రెడ్డి చాకలి శ్రీనివాస్ భార్గవ్ రెడ్డి శేఖర్ రెడ్డి గణేష్ జై సింహ రెడ్డి నల్ల నవీన్ దామోదర తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి ఉద్యోగి ప్రజల మన్ననలు పొందాలి

**- సామాజిక కార్యకర్త గంధం సైదులు**

**మునగాల, ఆగస్టు 16 (నినాదం న్యూస్):** ప్రతి ఉద్యోగి తాము పనిచేసే చోట బాధ్యతగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని, అప్పుడే అలాంటి ఉద్యోగులకు ఉన్నత గౌరవం లభిస్తుందని సామాజిక కార్యకర్త గంధం సైదులు శుక్రవారం అన్నారు. మునగాల మండలంలో రెవెన్యూ, పంచాయతీ, వైద్య శాఖల ఆధ్వర్యంలో ఉత్తమ సేవలందించి 78వ స్వాతంత్ర దినోత్సవ ఉత్సవాల సందర్భంగా సూర్యపేట జిల్లా కేంద్రంలో కలెక్టర్ చేతుల చేతుల మీదుగా ఉత్తమ అవార్డులు అందుకున్న మునగాల మండల తాహసిల్దార్ వి.ఆంజనేయులు, ఉత్తమ ఏఎన్ఎంగా అవార్డు అందుకున్న రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న మునగాల మండల కేంద్రానికి చెందిన బెజవాడ నర్సమ్మలకు తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గంధం సైదులు మాట్లాడుతూ... వృత్తి పట్ల అంకిత భావం, చిత్తశుద్ధి కలిగి ఉంటే అలాంటి వారికి ఏదో ఒక రోజు గుర్తింపు వస్తుందని మునగాల మండలభివృద్ధికి జిల్లా స్థాయిలో నిలబెట్టిన వీరికి నా హృదయపూర్వక అభినందనలు ఇలాంటి ఉద్యోగులను ఆదర్శంగా తీసుకొని మునుముందు మిగతా ఆఫీసర్లు, సిబ్బంది కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి ప్రజా సమస్యల పరిష్కారం కోసం సేవ చేస్తూ ఇటు ప్రజల నుంచి అటు ప్రభుత్వం నుంచి మనల్ని పొందాలని మన మునగాల మండలంలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ మునుముందు ఇలాంటి ఉత్తమ అవార్డులు రావాలని ఆ రకంగా ముందుకు పోవాలని మండల పరిధిలోని వివిధ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులను కోరారు. డిప్యూటీ తాహసిల్దార్ సత్యనారాయణ,ఆర్ఐలు రామారావు, అజయ్, స్వప్న ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## నిందితులను కఠినంగా శిక్షించాలి

**చేవెళ్ల ఆగస్టు 16 (నినాదం న్యూస్):**

కోల్కతాలోని ఆర్జే మెడికల్ కాలేజిలో మహిళా డాక్టర్ దారుణ హత్యకు నిరసనగా చేవెళ్ల పట్టణ కేంద్రంలోని పట్నం మహేందర్ రెడ్డి మెడికల్ కాలేజీలో జూనియర్ డాక్టర్లు నిరసిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని జూనియర్ డాక్టర్లు డిమాండ్ చేశారు. బాధితురాలికి, ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని వైద్యులు డిమాండ్ చేశారు. వైద్య నిపుణులకు, ముఖ్యంగా మహిళలకు భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి ఘటనలు ఇలాగే కొనసాగితే సురక్షితమైన వాతావరణంలో పనిచేయడం కష్టమవుతుంది అని వైద్యులు తెలిపారు. ప్రభుత్వం చర్యలు తీసుకోకుంటే దేశంలో వైద్యుల కొరత తీరుతుందని జూనియర్ డాక్టర్లు హెచ్చరించారు. ఆసుపత్రి లో 36 గంటలు పనిచేసిన అనంతరం విశ్రాంతి తీసుకునేందుకు వెళ్లిన వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్య చేయడం దారుణమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమెకి డ్యూటీ అయిన వెంటనే డాక్ రూమ్ సదుపాయం ఉంటే ఇలాంటి ఘటనడ్యూటీలో ఉన్న వైద్యురాళ్ళ కు భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోని కళాశాల ప్రిన్సిపల్ , చైర్మన్, మేనేజ్మెంట్ వినోద్ ,జూనియర్ డాక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సేన తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా చెవిరాల సీతారామయ్య

**మునగాల,ఆగస్టు 16 (నినాదం న్యూస్):**



హైదరాబాదులోని బీసీ భవన్‌లో శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య బీసీ సేన తెలంగాణ ఉపాధ్యక్షుడిగా మునగాల మండల పరిధిలోని గణపవరం గ్రామానికి చెందిన చెవిరాల సీతారామయ్యను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం సీతారామయ్య మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు అంజి, బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర కార్యదర్శి గాలి శ్రీనివాస్ నాయుడు,బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు పగిళ్ల సతీష్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలంపల్లి సుధాకర్ గౌడ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ గ్రామాన కమిటీలు వేస్తూ బీసీ సంఘ బలోపేతానికి రాష్ట్రవ్యాప్తంగా కృషి చేస్తానని, బీసీలు రాజ్యాధికారం దిశగా పోరాడాలని పిలుపునిచ్చారు.

## భీక్యా తండాలో తీజ్ వేడుకలు

### - తీజ్ వేడుకల్లో భాగంగా ఉయ్యాల ఊగే కార్యక్రమం

**కారేపల్లి, ఆగస్టు 16 (నినాదం న్యూస్):**



కారేపల్లి మండల పరిధిలోని భీక్య తండా గ్రామంలో తీజ్ వేడుకలను గిరిజనులు ఘనంగా జరుపుతున్నారు. తీజ్ మండపం వద్ద రాత్రి వేళల్లో నృత్యాలు చేస్తూ సందడిగా గడుపుతున్నారు. తీజ్ వేడుకల్లో భాగంగా శుక్రవారం చెట్టుకు తాళ్లను కట్టి ఉయ్యాల వేసి గ్రామంలో ఉన్న మహిళలను, మగవాళ్ళు ఉయ్యాలను ఊపుకుంటూ సరదాగా గిరిజన పాటలు పాడుతూ గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. తొమ్మిది రోజుల పాటు సాగే తీజ్ వేడుకల్లో చిన్నపిల్లల నుంచి మొదలుకొని యువతులు, యువకులు,గ్రామ పెద్దలు, మహిళలు అంగరంగ వైభవంగా జరుపుకుంటారు.

శంకర్ నాయక్ ను పరామర్శిం చిన వీరన్న

కారేపల్లి మండల పరిధిలోని అప్పాయి గూడెం పంచాయితీ తులిసియా తండా గ్రామానికి చెందిన బాణోత్ శంకర్ నాయక్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. సమాచారం తెలుసుకున్న నాయకులు శంకర్ నాయక్ ను శుక్రవారం పరామర్శించారు. నాయకులు అజ్మీర వీరన్న, మాజీ ఎంపిటిసి వాంకుడొత్ కమల సుక్య నాయక్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



# బ్రహ్మాండంగా
# బ్రహ్మోత్సవాలు ప్రారంభం





**అల్వాల్, ఆగస్టు 16 (నినాదం న్యూస్)**

ఆనంద్ బాగ్ ఎక్స్ రోడ్‌లోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయంలో నిర్వహిస్తున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు శుక్రవారం ఉదయం సుప్రభాత సేవ, ద్వారతోరణ, ధ్వజకుంభారాధనలు, గరుడ హోమము ను ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణా చార్యుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం ధ్వజారోహణము, అరగింపు, బలిహరణము, మంగళాశాసనము, తీర్థప్రసాద గోష్టి. గరుడ ప్రసాదం భక్తులకు వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణా చార్యులు మాట్లాడుతూ ఈ గరుడ ప్రసాదంను ఎవరైతే భక్తిశ్రద్ధలతో స్వామివారిని తలచుకొని భుజిస్తారో పిల్లలు కానీ దంపతులకు సంతాన భాగ్యం కలుగుతుందన్నారు. ఎవరికైనా గ్రహదోషాలు, సర్ప దోషాలు ఉంటాయో వారికి కూడా ఈ ప్రసాదం మంచి ఫలితాన్నిస్తుందని అన్నారు. సాయంత్రం బ్రహ్మోత్సవ యజ్ఞం, భేరి పూజ, దేవతాహ్వానం, అరగింపు, బలిహరణము, మంగళాశాసనము, తీర్థప్రసాద గోష్టి తదితర పూజా కార్యక్రమలు నిర్వహించారని ఆలయ ఈఓ ఏబి రవీందర్ రెడ్డి తెలిపారు. భక్తులకు ముఖ్య గమనికనేడు శనివారం శ్రీ భూ సమేత శ్రీనివాస కళ్యాణంను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నాము కావున భక్తులు అధిక సంఖ్యలో శ్రీవారి కళ్యాణం లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో క్లర్క్ సంద్ర సుధాకర్, అర్చకులు కొండపాక వేణు గోపాల్ చార్యులు, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ లు సంతోష్ రామ్ దాస్ ముదిరాజ్, ఉమేష్ సింగ్, కమిటీ మాజీ సభ్యులు గణేష్ ముదిరాజ్, శ్రీవారి సేవ భక్తబృందం, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## కిటకిట లాడిన ఆలయాలు



**అల్వాల్, ఆగస్టు 16 (నినాదం న్యూస్)**

శ్రావణమాసం రెండవ శుక్రవారం పురస్కరించుకొని మహాలక్ష్మి ఆలయంలో భక్తులతో కిటకిటలాడాయి. ఈ కార్యక్రమంలో సూర్య ప్రకాశ్ రెడ్డి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహాలక్ష్మి ఆలయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టినట్లు సూర్యప్రకాశ్ రెడ్డి తెలిపారు.

## వ్యవసాయ కూలీలకు దుస్తులు పంపిణీ

**మునగాల,ఆగస్టు 16 (నినాదం న్యూస్):**

మునగాల మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త లకుమారపు ప్రసాద్ తన సతీమణి స్వర్గీయ రత్నమాల 6వ మాసికం సందర్భంగా అమ్మా నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రానికి చెందిన వ్యవసాయ కూలీలకు శుక్రవారం దుస్తులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో అమ్మా నాన్న ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కుమారుడు నాగరాజు దంపతులు, కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



## కాలిగాయంతో చికిత్స పొందుతున్న విలేకరికి సహాయం అందించిన మల్కాజిగిరి ప్రెస్ క్లబ్



**అల్వాల్, ఆగస్టు 16 (నినాదం న్యూస్)**

గత రెండు నెలల క్రిందట ప్రమాదవశాత్తు కాలుకు గాయం కావడంతో అరుంధతి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సీనియర్ పాత్రికేయులు మండే సురేష్ కు మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ కమిటీ తరపున శుక్రవారం అరుంధతి ఆస్పత్రికి వెళ్లి సురేష్ ను పరామర్శించి 21 వేల 5 వందల రూపాయల చెక్కు రూపంలో ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్ బాలరాజు, కార్యదర్శి వై విశాల్ యాదవ్, సునీల్ రెడ్డి,రవికుమార్ యాదవ్,మనోహర్, పవన్,కుమ్మరిరాజు,సబ్బంరాజేందర్,ప్రభాకర్,వెంకటరమణలు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు

**అల్వాల్, ఆగస్టు16 (నినాదం న్యూస్)**

తెలంగాణ జన సమితి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా శుక్రవారం తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ జన సేనాని ప్రొఫెసర్ కోదండరాంకి శాసనమండలిలో ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చిన తెలంగాణ సీఎం గౌరవనీయులు ఎనుముల రేవంత్ రెడ్డికి మేడ్చల్ జిల్లా పక్షణ శుభాకాంక్షలు తెలియజేస్తూ అదేవిధంగా శాసన మండలిలో ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన ప్రొఫెసర్ కోదండరాంకి మేడ్చల్ జిల్లా పక్షాన తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ సురేందర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు భద్రగమ ఆంజనేయులు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏర్పుల దయాకర్, జిల్లా నాయకులు రెడ్డిపల్లి శ్రీనివాస్ అశోక్ రెడ్డి, జవహర్ నగర్ అధ్యక్షులు విజయ్ కుమార్, పాల్గొన్నారు.

